ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం 30 అక్టోబర్ 2026

వరుణుడి ఎంట్రీ.. హైదరాబాద్‌కు రిలీఫ్ ప్యాకేజీ!

వర్షం దెబ్బకు ట్రాఫిక్‌కు బ్రేక్.. ఐటీ కారిడార్‌లో వాహనాల క్యూ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 30


: ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన సిటీజన్లకు వానమ్మ కూల్ ట్రీట్ ఇచ్చింది. శంషాబాద్ నుంచి కూకట్‌పల్లి దాకా.. కాప్రా, ఘట్‌కేసర్, ఉప్పల్, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, అబిడ్స్, జూబ్లీహిల్స్ సహా పలు ఏరియాల్లో భారీ వర్షం కురిసింది. నానక్‌రామ్‌గూడ, మణికొండ, టోలీచౌకిలోనూ వాన దంచికొట్టింది. ఆఫీస్ టైమ్‌లో వర్షం పడటంతో హైటెక్‌సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్‌లో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.





డంపింగ్ యార్డ్ తరలించేదాకా కాదు.. సర్కారు కూలేదాకా పాదయాత్ర!

2లో..



చివరి శ్వాస దాకా ప్రజాసేవే.. ఖర్గే కామెంట్లకు మోడీ మాస్ కౌంటర్!

2లో..



ప్రేమ బ్రేకప్ అయితే రేప్ కేసా..? సుప్రీంకోర్టు కీలక కామెంట్!

2లో..



అంబానీ మనవళ్ల అల్లరి.. పేరెంటింగ్‌పై నెట్టింట చర్చల జోరు!

3లో..

గుక్కెడు నీళ్ల కోసం.. అల్లాడాల్సిందేనా...!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 30

హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ.. గ్లోబల్ సిటీ.. కానీ ఇక్కడ గుక్కెడు పానీ కోసం జనం ట్యాంకర్లకు ఫోన్ కొట్టాల్సిన పరిస్థితి వస్తాంది.. జలాశయాల్లో నీళ్లు డౌన్.. భూగర్భ జలాలు పాతాళానికి.. బోర్లు మూలుగుతున్నయ్.. ట్యాంకర్ల బుకింగ్స్ మాత్రం రాకెట్ స్పీడుతో పెరుగుతున్నయ్.. ఇదే పరిస్థితి కొనసాగితే రేపు నల్లా తిప్పితే నీళ్లొస్తయో.. ట్యాంకర్ బిల్లు వస్తదో తెలియని పరిస్థితి. నగరానికి నీటి సరఫరాలో కీలకమైన మంజీరా, సింగూరు నిల్వలు ఆందోళన కలిగిస్తుండగా.. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లోనూ నీటి మట్టాలు తగ్గుముఖం పట్టాయి. మొత్తానికి భాగ్యనగరానికి వాటర్ టెన్షన్ మొదలైంది!



- నల్లా తిప్పితే గాలి..
- ట్యాంకర్ పిలిస్తే బిల్లు!
- జలాశయాల్లో జలగండం.. బోర్లలో బొట్టు కరువు..
- గ్లోబల్ సిటీకి నీళ్ల గోస!
- మంజీరా, సింగూరులో అడుగంటుతున్న నీటి నిల్వలు..!
- జంట జలాశయాల్లోనూ తగ్గుతున్న లెవెల్స్ !
- ట్యాంకర్ల బుకింగ్స్ 6 వేల నుంచి 8 వేలకు జంప్ !
- గోదావరి గంగమ్మపైనే ఆశలు..
- నీటి పొదుపుపై జలమండలి అలర్ట్!

జలాశయాల్లో నీళ్లెంత..? జనం గుండెల్లో టెన్షన్ ఎంత?

ఉస్మాన్‌సాగర్: 3.9 టీఎంసీల సామర్థ్యానికి ప్రస్తుతం 2 టీఎంసీల నిల్వ, హిమాయత్‌సాగర్:4.2 టీఎంసీలకు 2 టీఎంసీల నీళ్లు మాత్రమే,మంజీరా: 1.50 టీఎంసీల సామర్థ్యానికి కేవలం 0.19 టీఎంసీలు, సింగూరు:29.91 టీఎంసీలకు ప్రస్తుతం 3.029 టీఎంసీలే అందుబాటులో ఉండగా...జంట జలాశయాల సరఫరా: రోజుకు 40 ఎంజీడీల నుంచి 27 ఎంజీడీలకు తగ్గింపు చేశారు.

ట్యాంకర్లకు ఫుల్ డిమాండ్.. బోర్లకు నో సప్లై!

నగరానికి రోజుకు సుమారు 560 ఎంజీడీల నీటి అవసరం కాగా.. దాదాపు 14.50 లక్షల నీటి కనెక్షన్లపై సరఫరా ఒత్తిడి పెరిగింది. ట్యాంకర్ బుకింగ్స్ రోజుకు 6 వేల నుంచి 8 వేలకు పెరుగుదల కాగా...కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు 11 మీటర్లకు పైగా పడిపోయినట్లు అంచనాలు కాగా.. 1,200 అడుగుల బోర్లు వేసినా నీళ్లు పడని పరిస్థితులు కొన్ని చోట్ల కనిపిస్తున్నాయి.

గోదావరి గంగమ్మ ఎప్పుడొస్తది సార్లూ?

మంజీరా నీళ్లపై ఆధారపడే తొమ్మిది నియోజకవర్గాల ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను అందించేందుకు వెలిమెల సమీపంలో రింగ్ మెయిన్‌ను మంజీరా ఫేజ్-3, ఫేజ్-4 పైప్‌లైన్లతో అనుసంధానించే పనులు చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయితే మంజీరా బెల్ట్‌కు ఊరట లభించే అవకాశముంది. అప్పటివరకు ఎల్లంపల్లి నుంచి వస్తున్న గోదావరి నీళ్లే నగరానికి కీలక ఆధారం!

నీళ్లను వృథా చేస్తే ఫైన్..నల్లా కనెక్షన్‌కూ ముప్పే!

నీటి దుర్వినియోగంపై జలమండలి సీరియస్ అయింది. వాహనాల వాషింగ్, పైపులతో ఫ్లోర్ క్లీనింగ్, ఓవర్‌ఫ్లో ట్యాంకులు, లీకేజీలపై నిఘా పెట్టింది. ఫిర్యాదుల కోసం పానీ యాప్, వాటర్ వారియర్స్ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఫొటోలు, వీడియోలతో ఫిర్యాదు చేయొచ్చు. వాలంటీర్లుగా కూడా నమోదు కావొచ్చు.

సర్కారుకు సూటి సవాల్.. జనం అడిగేది ఒక్కటే!

నీటి పొదుపు ప్రజల బాధ్యతే.. కానీ సరిపడా నీటిని అందించడం పాలకుల బాధ్యత కాదా? గోదావరి అనుసంధానం పనులు ఎప్పటికి పూర్తవుతయ్? మంజీరా ప్రాంతాలకు ప్రత్యామ్నాయ సరఫరా ఎప్పటి నుంచి? వేసవి రాకముందే పక్కా యాక్షన్ ప్లాన్ ఏది? హామీలతో దాహం తీరదు సారూ.. నల్లాలో నీళ్లు రావాలె!

అంబర్‌పేటలో లింగం గౌడ్ వర్ధంతి..

ఎమ్మెల్యే కాలేరు నివాళులు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 30



అంబర్‌పేట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దివంగత లింగం గౌడ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన సేవలను, తనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జోహార్లు అర్పించారు.



లింగం గౌడ్‌కు జోహార్లు.. ప్రథమ వర్ధంతికి దూసరి హాజరు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 30:

అంబర్‌పేట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దివంగత లింగం గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగం గౌడ్‌తో ఉన్న అనుబంధాన్ని, పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జోహార్లు అర్పించారు.

హరీష్ అన్నతో సురేష్ణ భేటీ..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 30:



బీఆర్ఎస్ ట్రబుల్ షూటర్, మాజీ మంత్రి హరీశ్‌రావును అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో కలిసి గౌల్ఖాక డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే హరీశ్ అన్నను కలవడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని సురేష్ గౌడ్ పేర్కొన్నారు.

రైల్వే మంత్రితో రేవంత్ భేటీ..

తెలంగాణ ప్రాజెక్టులపై చర్చలు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:



ఢిల్లీ టూర్‌లో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా రైల్వే శాఖ సహకారం కోరినట్లు తెలిసింది.

ఫార్ములా-ఈ కేసు స్టార్ట్..

కేటీఆర్‌కు కోర్టు నుంచి మినహాయింపు!

నాంపల్లి కోర్టుకు ముగ్గురు నిందితులు.. డిసెంబర్ 4కు విచారణ వాయిదా!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 30: ఫార్ములా-ఈ రేసింగ్ నిధుల వివాదం కేసు నాంపల్లి ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టులో విచారణకు వచ్చింది. A2 అరవింద్ కుమార్,-ూ3 బీఎల్ఎన్ రెడ్డి, A4 గోవేద కిరణ్ మల్లేశ్వరరావు కోర్టుకు హాజరయ్యారు. A1 నిందితుడు కేటీఆర్ వ్యక్తిగత కారణాలతో గైర్హాజరుకాగా, ఆయన తరఫు న్యాయవాదుల పిటిషన్‌ను కోర్టు అనుమతించింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 4కు వాయిదా వేసింది. ఈ కేసులో సుమారు రూ.55 కోట్ల నిధుల అక్రమాలపై ఏసీబీ ఆరోపణలు ఉన్నాయి.

మియాపూర్ భూములపై సుప్రీం 'సుత్తి'..

రూ.50 వేల కోట్ల భూములు సర్కారుకే!

కేసీఆర్ అండ్ కోపై రేవంత్ ఫైర్.. మూడేళ్లలో రూ.1.50 లక్షల కోట్ల భూములు కాపాడినం: సీఎం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30: మియాపూర్ భూములు ప్రభుత్వానికే చెందుతాయని సుప్రీంకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. నాటి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో భూముల కబ్జాకు కుట్ర జరిగిందని ఆరోపించారు. దామోదర్‌రావు, గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌ల పేర్లను ప్రస్తావిస్తూ ముడుపుల ఆరోపణలు చేశారు. ఈ భూముల కోసం తాను గతంలోనే పోరాడానని గుర్తుచేశారు.మియాపూర్‌లో 550 ఎకరాల భూములను వెంటనే స్వాధీనం చేసుకుని కంచె వేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఐఎంజీ, కంచె గచ్చిబౌలి, మామిడిపల్లి, గుర్రంగూడ, మంచిరేవుల తదితర భూముల వ్యవహారాలను ప్రస్తావించారు. గత మూడేళ్లలో రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడామని సీఎం వెల్లడించారు. భూముల వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని విద్య, వైద్యం, సాగునీటి ప్రాజెక్టులకు వినియోగించే ప్రతిపాదన ఉందన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ శుక్రవారం 30 అక్టోబర్ 2026

మార్కెట్‌లో డబుల్ ధమాకా..ఐటీ, ఫార్మా షేర్లకు జైహో!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లో క్లోజ్ అయింది. ఐటీ, ఫార్మా షేర్లలో కొనుగోళ్ల జోరుతో ఇన్వెస్టర్లలో జోష్ పెరిగింది. సెన్సెక్స్ 308.49 పాయింట్లు ఎగబాకి 74,459.53 దగ్గర, నిఫ్టీ 116.35 పాయింట్లు పెరిగి 23,053.10 వద్ద సెటిలైంది. ఇన్ఫోసిస్, ట్రెంట్ షేర్లు దూసుకుపోయాయి. అయితే మిడ్ కాప్, స్మాల్ కాప్ షేర్లలో అమ్మకాల దెబ్బ తప్పలేదు. స్మాల్‌క్యాప్ ఏకంగా 1.85 శాతం డౌన్ అయింది. మొత్తానికి బడా షేర్లకు లాభాల పండుగ.. చిన్న షేర్లకు నష్టాల దండగ!



మూసీని కడిగితే ఓకే..
పేదల ఇళ్లు కూలగొడితేనే !

కాంగ్రెస్‌పై రాంచందర్ రావు ఫైర్.. గాంధీ సరోవరంపై గరం గరం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 30:

మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, పేదల ఇళ్లు కూల్చడానికే తమ అభ్యంతరమని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు. నాంపల్లి పార్టీ ఆఫీసులో కాంగ్రెస్‌పై ఫైర్ అయ్యారు. పేదలకు నష్టం లేకుండా మూసీని శుభ్రం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లకు పైసల్లేవంటూ.. మూసీకి వేల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. మరోవైపు ఢిల్లీలో కాంగ్రెస్ మాక్ పార్లమెంట్ డ్రామాతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు.

డంపింగ్ యార్డ్ తరలించేదాకా కాదు..
సర్కారు కూలేదాకా పాదయాత్ర!

రేవంత్ సర్కార్‌కు ఈటల రాజేందర్ ఓపెన్ ఛాలెంజ్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 30:



జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర గరం గరంగా సాగుతోంది. డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్‌కు వెంటనే డీపీఆర్ సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే ప్రధాని మోదీని ఒప్పించి నిధులు తెస్తానని, తేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తనకు పనిలేదన్న కాంగ్రెస్ విమర్శలకు కౌంటరిస్తూ.. డంపింగ్ యార్డ్ తరలించేదాకా కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం కూలేదాకా యాత్ర ఆగదని హెచ్చరించారు. కాలుష్యంతో జనం ఆరోగ్యం దెబ్బతింటోందని మండిపడ్డారు.

రూ.100కే పుష్పక్ జర్నీ..
ఎయిర్‌పోర్ట్ పోకున్నా ఏసీ సవారీ!




క్యాబ్ ఖర్చుకు కటీఫ్.. ట్రాఫిక్ టెన్షన్‌కు బైబై!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 30: హైదరాబాద్ సిటీలో ఇక ఏసీ ప్రయాణం సామాన్యులకూ అందుబాటులోకి వచ్చిందాయే! ఆర్టీసీ పుష్పక్ బస్సుల్లో ఏర్ పోర్టుకు వెళ్లకున్నా మధ్యలోని స్టాపుల మధ్య రూ.100 కనీస ఛార్జీతో జర్నీ చేయొచ్చు. జేబీఎస్ , సంగీత్, సికింద్రాబాద్ నుంచి ఉప్పల్, ఎల్బీనగర్, మెహదీపట్నం, నాంపల్లి, ఆరాంఘర్ మీదుగా ఎయిర్‌పోర్ట్‌కు సర్వీసులున్నాయి. రూట్లను బట్టి ప్రతి 20, 30 నిమిషాలకు లేదా గంటకో బస్సు అందుబాటులో ఉంటుంది. క్యాబ్ ఖర్చు లేకుండా ఏసీ హాయిలో జర్నీ చేసే ఛాన్స్‌తో నగరవాసులకు గుడ్ న్యూస్!

చివరి శ్వాస దాకా ప్రజాసేవే..
ఖర్గే కామెంట్లకు మోడీ మాస్ కౌంటర్!

రూ.5 వేల డీఏపీ బస్తా.. మన రైతుకు రూ.1,350కే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30



: “నా జీవితంలో చివరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటా” అని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఖర్గే చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గుజరాత్‌లో కౌంటర్ ఇచ్చారు. బనస్కాంతలో రూ.14 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మోడీ.. దేశానికి కష్టమొస్తే కొందరు రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. యుద్ధ పరిస్థితులపై తప్పుడు ప్రచారంతో గ్యాస్, ఎరువుల కొరత అంటూ ప్రజల్లో భయాలు పుట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ మార్కెట్‌లో డీఏపీ బస్తా ధర రూ.5 వేలు దాటినా.. భారత రైతుకు రూ.1,350కే అందిస్తున్నామని చెప్పారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 24వ విడత నిధులనూ విడుదల చేశారు.



ప్రేమ బ్రేకప్ అయితే రేప్ కేసా..?
సుప్రీంకోర్టు కీలక కామెంట్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:

ఇద్దరి అంగీకారంతో సాగిన శారీరక సంబంధం.. బంధం తెగిపోయాక అత్యాచారం ఎలా అవుతుందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కేరళకు చెందిన సంతోష్ కుమార్‌పై నమోదైన అత్యాచారం, మోసం కేసులను కొట్టివేస్తూ జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మొదటి నుంచే మోసం చేసే ఉద్దేశంతో పొందిన సమ్మతి వేరు.. బంధం విఫలమయ్యాక కలిగే పశ్చాత్తాపం వేరని స్పష్టం చేసింది. విఫలమైన ప్రతి ప్రేమ బంధాన్ని క్రిమినల్ కేసుగా మార్చొద్దని, నిజమైన లైంగిక దాడి, బలవంతం లేదా మోసపూరిత సమ్మతి ఉన్నప్పుడే రేప్ సెక్షన్లు వర్తింపజేయాలని పేర్కొంది. అయితే సమ్మతి మోసంతో పొందినదా కాదా అన్నది కేసు వాస్తవాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది.



గుజరాత్‌లో మోడీ రోడ్ షో.. పశువులకు మేత వేస్తూ సందడి!

‘మోడీ ఎక్కడికీ వెళ్లరు’ అంటూ కార్మికుల నినాదాలు.. ఫామ్‌లో ఫుల్ హంగామా!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30

:రెండు రోజుల గుజరాత్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీకి బనస్కాంతలో ఘన స్వాగతం లభించింది. తొలుత రోడ్ షో నిర్వహించగా, బీజేపీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జు-xఎఖీ ల్యాబ్, దీదీదీ=జ పశువుల ఫామ్‌ను సందర్శించారు. అక్కడ పశువులకు స్వయంగా మేత వేస్తూ కాసేపు సరదాగా గడిపారు. మోడీని చూసిన ఉత్సాహంలో ఫామ్ కార్మికులు ‘మోడీ ఎక్కడికీ వెళ్లరు’ అంటూ నినాదాలు చేయడంతో అక్కడ సందడి నెలకొంది.

జోషిమఠ్ కొండపై హెలికాప్టర్ ఢీ..
ఆరుగురి ఆచూకీ కోసం గాలింపు!

బద్రీనాథ్ నుంచి దెహ్రాదూన్‌కు వెళ్తుండగా ప్రమాదం.. పొగలు గుర్తించిన అధికారులు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:



ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో ప్రైవేట్ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. పైలెట్‌తో పాటు ఐదుగురు ప్రయాణికులు ఉన్న హెలికాప్టర్ శుక్రవారం మధ్యాహ్నం 2.20 గంటల సమయంలో చమోలి జిల్లా ‘చాయ్’ గ్రామం వద్ద కమ్యూనికేషన్ కోల్పోయింది. జేపీ పవర్ హౌస్ సమీపంలోని కొండను ఢీకొని ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థలంలో పొగలు కనిపించడంతో పోలీసులు, ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఆరుగురి పరిస్థితి, ప్రమాదానికి గల అసలు కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

2028లో డెమోక్రాట్లు గెలిస్తే అమెరికా కథ క్లోజ్!

‘గేమ్ ఓవర్ ఫర్ అమెరికా’.. ఎలాన్ మస్క్ సంచలన హెచ్చరిక!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:



అమెరికా మధ్యంతర ఎన్నికల వేళ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ 2028 అధ్యక్ష ఎన్నికలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. డెమోక్రాట్లు అధ్యక్ష పదవితో పాటు ప్రతినిధుల సభ, సెనేట్‌ను కైవసం చేసుకుంటే దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడుతుందని ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. వాషింగ్టన్ డీసీ, ప్యూర్టో రికోలను రాష్ట్రాలుగా మార్చడం, వలసదారులకు పౌరసత్వం కల్పించడం, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంచడం ద్వారా శాశ్వత రాజకీయ ఆధిపత్యం సాధించేందుకు ప్రయత్నిస్తారని ఆరోపించారు. డెమోక్రాట్ల క్లీన్‌స్వీప్ అమెరికాకు ‘గేమ్ ఓవర్’ అవుతుందని వ్యాఖ్యానించారు. ఇవి మస్క్ వ్యక్తం చేసిన రాజకీయ అభిప్రాయాలు, ఆరోపణలు మాత్రమే.



రాంలీలా మైదానంలో ‘ఇండియా’ గర్జన..
10 లక్షల మందితో ర్యాలీకి ప్లాన్!

అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ అమిత్ షాపై రాహుల్ ఆరోపణలు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30

:ఢిల్లీలో నవంబర్ 1న ఇండియా కూటమి భారీ ర్యాలీకి రెడీ అయింది. రాంలీలా మైదానంలో జరిగే సభకు సుమారు 10 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. యూపీ, బీహార్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల నుంచి వచ్చే కార్యకర్తలు, ప్రజలను అడ్డుకుంటున్నారంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ ఆరోపించారు. కోట్లాది మంది ఓటు హక్కు కోల్పోతున్నారనే ఆందోళనతోనే ఈ ఉద్యమం చేపడుతున్నామని తెలిపారు. అదానీ, అంబానీ, మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇది ఒక్క పార్టీ నిరసన కాదు.. ప్రతిపక్షాల ఉమ్మడి పోరాటమని రాహుల్ పేర్కొన్నారు.

సముద్రంలో ఇండియా సత్తా..
రూ.40 వేల కోట్లతో 8 స్టెల్త్ యుద్ధనౌకలు!



శత్రు రాడార్‌కు చిక్కవు.. సబ్‌మెరైన్లకూ సింహస్వప్నమే!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30

:భారత నౌకాదళానికి మరింత బలం చేకూర్చేలా కేంద్రం భారీ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ రూ.40 వేల కోట్లకు పైగా ఖర్చుతో 8 నెక్స్ట్ జనరేషన్ స్టెల్త్ కార్వెట్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. సుమారు 2 వేల టన్నుల బరువు, గంటకు 30 నాట్ల వేగంతో దూసుకెళ్లే ఈ నౌకలు శత్రు రాడార్లకు చిక్కకుండా రూపొందనున్నాయి. గాలి, సముద్రం, నీటి అడుగున ఉన్న ముప్పులనూ ఎదుర్కొనే సత్తా వీటి సొంతం. జీఆర్ఎస్ఈ, గోవా షిప్‌యార్డ్‌లు నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నాయి. 70 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారయ్యే తొలి నౌకను 2030 నాటికి నేవీకి అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ర్యాలీకి బ్రేక్ వేయండి మేడమ్..
రూ.12 వేల కోట్ల బిజినెస్‌కు దెబ్బొద్దు!



సోనియా గాంధీకి ఢిల్లీ వ్యాపారుల విజ్ఞప్తి..
నవంబర్ 11 తర్వాతే సభ పెట్టాలని డిమాండ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:

నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ తలపెట్టిన భారీ ర్యాలీపై వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీపావళి షాపింగ్ సీజన్‌లో సభ నిర్వహిస్తే 20 కీలక మార్కెట్లలో సుమారు రూ.12 వేల కోట్ల వ్యాపారం దెబ్బతినే ప్రమాదముందని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) సోనియా గాంధీకి విజ్ఞప్తి చేసింది. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలతో 20 లక్షల మంది వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడతారని తెలిపింది. ర్యాలీని నవంబర్ 11 తర్వాత నిర్వహించాలని లేదా బురారీ గ్రౌండ్‌కు మార్చాలని కోరింది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

పెళ్లి కాలే..కర్వా చౌత్ వ్రతమేలే?.. ప్రియాంక పూజపై నెట్టింట రచ్చ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా అక్టోబర్ 30



: 'మౌనరాగం', 'జానకి కలగనలేదు' సీరియల్స్‌తో ఫేమస్ అయిన ప్రియాంక జైన్.. బిగ్‌బాస్ ఫేమ్ శివకుమార్‌తో లవ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్న తన ప్రియుడి ఫొటోను చూస్తూ కర్వా చౌత్ వ్రతం ఆచరించింది. ఈ వీడియో ఇన్‌స్టాలో షేర్ చేయడంతో సోషల్ మీడియాలో ఫుల్ వైరల్. పెళ్లి కాకుండానే వ్రతాలేంది అంటూ కొందరు నెటిజన్లు ట్రోలింగ్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం 'సో స్వీట్' అంటూ సపోర్ట్ చేస్తుండ్రు. మొత్తానికి అమ్మడి పూజలపై నెట్టింట కామెంట్ల వార్ నడుస్తోంది!



సింపుల్ చీరలో సూపర్ సొగసు.. శ్రద్ధా అందానికి ఫ్యాన్స్ ఫిదా!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 30:

చారల చీర.. లూజ్‌గా వదిలేసిన అలల జుట్టు.. చెవులకు ఆక్సిడైజ్డ్ ఝుమ్కాలు.. నుదుట చిన్న నల్ల బొట్టు.. అంతే సింపుల్ లుక్‌లో అదరగొట్టింది శ్రద్ధా దాస్. ట్రెడిషనల్ బ్యూటీకి మోడ్రన్ టచ్ ఇచ్చిన అమ్మడి మినిమలిస్ట్ స్టైల్ సోషల్ మీడియాలో ఆకట్టుకుంటోంది.

వైట్‌లో హాట్ లుక్.. బ్యాక్‌లెస్ అందాలతో జాన్వీ జలక్!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 30: వైట్ డ్రెస్‌లో జాన్వీ కపూర్ గ్లామర్ షో అదరగొట్టింది. బ్యాక్‌లెస్ డిజైన్, ట్రాన్స్‌పరెంట్ లాంగ్ స్లీవ్స్‌తో స్టన్నింగ్ లుక్‌లో దర్శనమిచ్చింది. స్టూడియోలో తీసిన ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేయడంతో నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. అమ్మడి స్టైల్‌కు ఫ్యాన్స్ ఫిదా అయితుండ్రు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 30:

బ్లాక్ కలర్ స్ట్రాప్‌లెస్ టాప్‌కు ట్రాన్స్‌పరెంట్ ప్యానెల్స్, కటౌట్స్ జోడించి.. దానికి బ్రైట్ పింక్ రుచ్డ్ స్కర్ట్ మ్యాచ్ చేసింది సుర్వీన్ చావ్లా. ఈ గ్లామరస్ లుక్‌లో దిగిన ఫొటోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేయడంతో ఫ్యాన్స్ ఫిదా అయితుండ్రు. సోషల్ మీడియాలో అమ్మడి స్టైలింగ్‌కు ఫుల్ క్రేజ్ నడుస్తోంది..

బ్లాక్‌లో బ్యూటీ.. పింక్‌లో ఘాటీ!.. సుర్వీన్ గ్లామర్‌కు ఫిదా ఫ్యాన్స్!



వంద కోట్లు లాటరీ.. ఇంట్లోకి క్రైమ్ గ్యాంగ్ ఎంట్రీ!

త్రివిక్రమ్ పంచులు.. వెంకీ యాక్షన్.. 'ఆదర్శ కుటుంబం' అదుర్స్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 30:

మిడిల్ క్లాస్ ఫ్యామిలీకి రూ.100 కోట్ల లాటరీ తగిలితే.. ఆ పైసల మీద క్రైమ్ గ్యాంగ్ కన్నేస్తే.. కథే కిర్రాక్ కదా! త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ నటించిన 'ఆదర్శ కుటుంబం' కామెడీ, క్రైమ్, ఫ్యామిలీ ఎమోషన్స్ కలిపిన ప్యాకేజీ. ఫస్టాఫ్‌లో గురూజీ మార్క్ పంచులు, కామెడీ అదరగొడితే.. ఇంటర్వెల్ ట్విస్ట్ మైండ్ బ్లాక్ చేస్తది. సెకండాఫ్ కాస్త స్లో అయినా స్క్రీన్‌ప్లే ఆసక్తి పెంచుతుంది. క్లైమాక్స్ చివరి 15 నిమిషాలు, యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్.వెంకీ తనదైన నటనతో ఇరగదీశాడు. శ్రీనిధి శెట్టి సర్‌ప్రైజ్ ప్యాకేజ్. నారా రోహిత్, చిన్నారులు, సత్య తమ పాత్రల్లో మెప్పించారు. తమన్ బీజీఎం, రవి కె. చంద్రన్ కెమెరా వర్క్ ప్లస్ పాయింట్స్. ఓవరాల్‌గా ఫ్యామిలీ కామెడీతో పాటు క్రైమ్ థ్రిల్లర్ కోరుకునే వాళ్లకు మంచి కమర్షియల్ ఎంటర్‌టైనర్. కుటుంబం చిన్నదే.. కానీ క్రైమ్ స్టోరీ పెద్దదే!



లవర్ తో లేచిపోయిన కూతురు..షాక్‌తో తల్లి మృతి.. బతికున్న బిడ్డకు తండ్రి పిండప్రదానం!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:

ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబిలో గుండెల్ని పిండేసే ఘటన! పెళ్లి ముహూర్తం దగ్గరపడుతుంటే ప్రియుడితో లేచిపోయింది 19 ఏళ్ల కూతురు. ఈ షాక్‌తో తల్లి పార్వతి (40) ప్రాణాలు విడిచింది. భార్య మృతి, కూతురు తిరిగి రాకపోవడంతో తండ్రి రాజు గుప్తా తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. తల్లి అంత్యక్రియలకు కూడా రానని కూతురు చెప్పడంతో.. బతికున్న బిడ్డకు పిండప్రదానం, పదమూడో రోజు కర్మలు నిర్వహించాడు. ఆస్తిలో చిల్లిగవ్వ కూడా ఇవ్వనంటూ ప్రకటించాడు. ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.



బాలయ్య బీభత్సానికి మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు బాసూ?.. రూమర్స్‌కు కొరటాల టీమ్ చెక్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 30:

నందమూరి బాలకృష్ణ--కొరటాల శివ కాంబో మూవీపై టాలీవుడ్‌లో హైప్ మామూలుగా లేదాయే! మ్యూజిక్ డైరెక్టర్ ఫిక్స్ అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలపై ఎస్ ఎల్ వీ సినిమాస్, కొరటాల టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఇంకా ఎవర్నీ ఫైనల్ చేయలేదని, చర్చలు కొనసాగుతున్నాయని తేల్చేసింది. అధికాన అనౌన్స్‌మెంట్ వచ్చేదాకా రూమర్స్ నమ్మొద్దని ఫ్యాన్స్‌కు విజ్ఞప్తి చేసింది. మరి బాలయ్య మాస్‌కు తగ్గట్టు దుమ్మురేపే బీజీఎం కొట్టే ఛాన్స్ ఎవరికి దక్కుతుందో చూడాలె!

అంబానీ మనవళ్ల అల్లరి.. పేరెంటింగ్‌పై నెట్టింట చర్చల జోరు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30:



ఎన్ఎస్ఈ లో జియా వేదుక.. వేదికపై అంబానీ మనవళ్లు, మనవరాళ్ల చిలిపి చేష్టలు.. బిజినెస్ మీటింగ్‌లో పిల్లల అల్లరిని ముఖేశ్ అంబానీ ఫ్యామిలీ ఎంతో ఓపికగా, చిరునవ్వుతో హ్యాండిల్ చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ దశలో మనవడికి స్వయంగా ఫోన్ ఇచ్చిన ముఖేశ్‌ను చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. పిల్లలు అల్లరి చేస్తే పేరెంట్స్‌ను జడ్జ్ చేయడం ఎంతవరకు కరెక్ట్..? అంటూ చర్చ మొదలైంది. పిల్లలను కంట్రోల్ చేయడం కాదు.. సేఫ్టీ చూసుకుంటూ స్వేచ్ఛగా పెరగనివ్వాలంటూ నెటిజన్లు తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. మొత్తానికి అంబానీ పిల్లల అల్లరి.. పేరెంటింగ్‌కు కొత్త డిస్కషన్ తెచ్చిందాయే!

ప్రేమగా బిర్యానీ పెట్టింది.. విషంతో ప్రాణాలు తీసింది!

చికెన్ బిర్యానీలో ఎలుకల మందు.. పాపం..ఇద్దరు చిన్నారులు..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 30: కడుపు నిండా తింటున్నారన్న ఆనందం కూడా లేకుండా.. అదే బిర్యానీ ఇద్దరు చిన్నారులకు చివరి భోజనమైంది.. ఏపీ పోలీసుల కథనం ప్రకారం, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాల నేపథ్యంలో సవతి తల్లి మేరీ చికెన్ బిర్యానీలో ఎలుకల మందు కలిపి పిల్లలకు పెట్టినట్లు విచారణలో తేలింది. అక్టోబర్ 20న తొలి ప్రయత్నం విఫలం కావడంతో మరోసారి కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. అస్వస్థతతో ఆసుపత్రి పాలైన సాత్విక్ (10), నిత్య (8) ఈ నెల 24న మృతి చెందారు. కేసు దర్యాప్తులో అసలు విషయం బయటపడటంతో మేరీతో పాటు తండ్రి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదం నింపింది.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396